జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

బుధవారం, మే 27, 2026 | పేజీలు :6








## సాగునీటి ప్రాజెక్ట్‌లను వేగవంతంగా పూర్తి చేస్తాం

పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





## పాఠ్యాంశాల్లో క్యూఆర్ కోడ్‌లు

- -స్కాన్ చేస్తే వీడియో, ఆడియో పాఠాలు
- -సరికొత్త పాఠాలతో ఇంటర్ సిలబస్
- -విద్యార్థులకు చేరువగా డిజిటల్ లెర్నింగ్
- -ఏఐ, రోబోటిక్స్ అంశాలపై పాఠాలు
- ఆసక్తి పెంచేలా 'మీకు తెలుసా' అంటూ విభిన్న
- -అంశాలతో ప్రత్యేక బాక్సులు
- -గణితంలో రెండు కొత్త చాప్టర్లు
- -కొత్తగా అంతర్గత మూల్యాంకనం..
- 20 శాతం మార్కులు

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్య సరికొత్త ముఖచిత్రాన్ని సంతరించుకోబోతోంది. విద్యార్థుల్లో పఠనాసక్తిని, సృజనాత్మకత, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంచేలా సరికొత్త సిలబస్ సిద్ధమైంది. మారుతున్న కాలానికి తగినట్టుగా నూతన అంశాలు, సాంకేతిక పరిజ్ఞానం, స్వయంగా ప్రయత్నిస్తూ నేర్చుకునే (ప్రాక్టికల్ లెర్నింగ్) విధానాలతో పాఠ్యాంశాలను తీర్చిదిద్దారు. తెలంగా ణ సంస్కృతి, స్థానిక భాష, ప్రాజెక్ట్ ఆధారిత బోధ న, క్యూఆర్ కోడ్‌లు, అంతర్గత మూల్యాంకన విధా నం, 'మీకు తెలుసా?

## వనపర్తిలో ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు

- తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి




**వనపర్తి, మే 26 (ప్రజాజ్యోతి):** వనపర్తి జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడంతో పాటు భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఇరిగేషన్ పనులకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగు, తాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించనున్న నేపథ్యంలో మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా వట్టేం రిజర్వాయర్ కార్యాలయంలో రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఇరిగేషన్ అధికారులు

## ఏసీబీ వలలో వడ్డేపల్లి మండల సర్వేయర్

భూమి సర్వేకు రూ.10 వేల లంచం తీసుకుంటూ సర్వేయర్ ఏసీబీకి చిక్కాడు

**వడ్డేపల్లి మే 26(ప్రజా జ్యోతి):** జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మండలం రెవెన్యూ పరిధిలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం మెరుపుదాడి నిర్వహించారు.భూమికి సంబంధించిన అధికారిక సర్వే నిర్వహించి హద్దులు నిర్ధారించేందుకు ఒక రైతు నుంచి రూ.10,000 లంచం తీసుకుంటుండగా మండల సర్వేయర్ బ్రహ్మయ్యను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల ప్రకారం,బాధిత రైతు తన పట్టా భూమిని సర్వే చేయించాలని వడ్డేపల్లి మండల సర్వేయర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు.అయితే,విధి నిర్వహణలో భాగంగా చేయాల్సిన సర్వే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు సర్వేయర్ బ్రహ్మయ్య రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.లంచం ఇవ్వడానికి నిరాకరించిన రైతు ఈ విషయాన్ని



# సాగునీటి ప్రాజెక్ట్‌లను వేగవంతంగా పూర్తి చేస్తాం

**నాగర్ కర్నూల్ : మే 26 (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ప్రధాన భాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ పంప్ హౌస్,ప్యాకేజీ 3 వద్ద జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు జరుగుతున్న తీరుపై అధికారులనడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉమ్మడి మహబూబ్నగర్‌జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను వేగవంతంగాపూర్తి చేయడానికి,సమస్యలు,అవాంతరాలను తొలగించడానికి ప్రాజెక్ట్ లను సందర్శించినట్లుఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్, నీటిపారుదల శాఖ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు

హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణప సముద్రం భూసేకరణ, కొంకాలపల్లి, బొంకలపల్లి, బండ్రాయిపాకుల గ్రామాల పునరావాస కేంద్రాలకు సంబంధించిన పరిహారం ఇప్పటికే చెల్లించామని తెలిపారు. ప్యాకేజీ-27 కింద ఇంకా 68.12 ఎకరాల భూసేకరణ పెండింగ్‌లో ఉందని, దానిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్యాకేజీ-29 కింద డి-5 కాలువను బలోపేతం చేసి సామర్థ్యం పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బుద్ధారం స్టేజ్-1, 2 పరిధిలో డి-5, డి-8 కాలువల విస్తరణతో పాటు సామర్థ్య పెంపు పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ప్యాకేజీ-27లో కానయపల్లి వద్ద కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయకపోవడంతో 60-సి నోటీసులు జారీ చేసి, అవసరమైతే కొత్త కాంట్రాక్టర్ ద్వారా పనులు పూర్తి చేయించాలని సూచించారు. అలాగే 14.600 కి.మీ మేర బుద్ధారం కుడికాలువ విస్తరణ, గట్లఖానాపూర్ రిజర్వాయర్, బుద్ధారం-2 రిజర్వాయర్, గొల్లపల్లి రిజర్వాయర్, తాడిపర్తి చెరువు అదనపు పనులు, ఘనపూర్ బ్రాంచి కెనాల్, కర్నెతాండా లిఫ్ట్ ఇరిగేషన్, రంగసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తదితర పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాజీవ్ భీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్-2 కింద ఏనుకుంట రిజర్వాయర్ నుంచి రంగసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వరకు మెయిన్ కెనాల్ వెడల్పు పనులు చేపట్టాలని సూచించారు. ప్యాకేజీ-19లో పాడైన పైపులను మార్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెబ్బేరు చెరువు సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు పెంచేందుకు అవసరమైన నిధుల ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఇరిగేషన్ ఎస్ఈ చంద్రశేఖర్, పార్థసారథి, ఈఈలు అమర్‌సింగ్, రవీందర్, శ్రీనివాస్, వనపర్తి ఆర్డీఓ సుబ్రమణ్యం, కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యాంశాల్లో క్యూఆర్ కోడ్‌లు

(డూ యూ నో)' అంటూ ఆసక్తికర అంశాలతో ప్రత్యేక బాక్సులు వంటి ఆకట్టుకునే కీలక అంశాలెన్నో చేర్చారు. ఈ 2026-27 విద్యాసంవత్సరం నుంచే ఈ కొత్త సిలబస్ అమల్లోకి రానుంది. దీనితో ప్రభుత్వ ఇంటర్ విద్యా వ్యవస్థ ఆధునిక రూపాన్ని సంతరించుకోనుందని, గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ అవకాశాలు పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు.విద్యార్థుల్లో పాఠాల పట్ల ఆసక్తిని పెంచడం, వారికి కొత్త అంశాలను విభిన్న దృక్పథంతో పరిచయం చేయడం లక్ష్యంగా.. పాఠ్యాంశాల్లో క్యూఆర్ కోడ్‌లు, 'మీకు తెలుసా..' అంటూ బాక్సులను ప్రవేశపెట్టారు. క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేస్తే.. సంబంధిత పాఠ్యాంశాలకు సంబంధించి వీడియో, ఆడి యో పాఠాలు ఓపెన్ అవుతాయి. విద్యార్థులు త మకు వీలైనప్పుడల్లా చూస్తూ, వింటూ నేర్చుకోగలిగేలా ఆ పాఠాలను రూపొందించారు. ఇప్పటిదాకా విడివిడిగా ఉన్న ఆడియో, వీడియో పాఠాలను సమీకృతం చేశారు. ఇక పాఠ్యాంశాల్లో సంబంధిత అంశాలకు, శాస్త్రవేత్తలకు సంబంధించిన విభిన్నమైన అంశాలతో మీకు తెలుసా అంటూ బాక్సులను ఏర్పాటు చేశార

కొత్తగా ప్రాక్టికల్స్, అంతర్గత మూల్యాంకనం

భౌతిక, రసాయన శాస్త్రాల్లో ఫస్టియర్‌లోనూ ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టారు. వీటికి 15 మార్కుల చొప్పున ఉంటాయి. ఇక ప్రతి సబ్జెక్టులో కొత్తగా ఇంటర్నల్ అసట?సమెంట్ కింద విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా 20న్ని మార్కులు ఇస్తారు. తెలుగు,ఉర్దూ, సంస్కృతం, హిందీ, అరబిక్, ఫ్రెంచ్, మరాఠీ భాషాశాస్త్రాల్లోనూ అంతర్గత మూల్యాంకనం కింద 20మార్కులు ఇస్తారు. ఫిజిక్స్‌లో 20 మార్కులు, రసాయన, వృక్ష, జంతుశాస్త్రాల్లో 15 చొప్పున, ఎకనామిక్స్, చరిత్ర, పొలిటికల్ సైన్స్,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, జాగ్రఫీ, కామర్స్, అకౌంటెన్సీలలో 20మార్కుల చొప్పున, కామర్స్ అండ్ అకౌంటెన్సీలో 10మార్కులు అంతర్గతమూల్యాంకనంలో ఇస్తారు.ఇంగ్లిష్ సబ్జెక్టులో పాఠ్యపుస్తకాన్ని సమగ్రంగా మార్చారు. తెలుగు పాఠ్య పుస్తకాల్లో తెలంగాణ సంస్కృతి, పండుగలు, జానపద కళలు, ప్రముఖ వ్యక్తుల చరిత్రకు ప్రాధాన్యత ఇచ్చారు.గణితంలో ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్తల పరిచయాలు, క్యూఆర్ కోడ్లు, అంతర్జాతీ య ప్రమాణాల ఆధారిత కార్యకలాపాలు చే ర్చారు. పేజీలను గణనీయంగా తగ్గించారు. అ లాగే 'సెట్స్ అండ్ రిలేషన్స్', 'సీక్వెన్సెస్ అండ్ సి రీస్' వంటి కీలక అధ్యాయాలను మళ్లీ చేర్చారు.భౌతికశాస్త్ర పుస్తకాల్లో ఫిజిక్స్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనే కొత్త పాఠాన్ని ప్రవేశపెట్టారు. దీనితో విద్యార్థులకు కృత్రిమ మేధ, రోబోటిక్స్, పునరుత్పాదక శక్తి, అంతరిక్ష విజ్ఞానం, కమ్యూనికేషన్‌లపై అవగాహన కల్పించనున్నారు.

జాగ్రఫీలో సిలబ్‌సను 6 యూనిట్లుగా, 18 చాప్టర్లుగా కుదించారు.

రసాయన, వృక్ష, జంతుశాస్త్ర పుస్తకాలను మారి న ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించారు. శాస్త్రవేత్తల వివరాలు, కొత్త పదాలు, కొత్త అధ్యాయాలు, చిత్రాలను చేర్చడం ద్వారా పాఠ్యాంశాలను మరింత సులభతరం చేశారు.

# ఏసీబీ వలలో వడ్డేపల్లి మండల సర్వేయర్

ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలోని బృందం పక్కా ప్రణాళికతో నిఘా ఏర్పాటు చేసింది.ఈ క్రమంలో బుధవారం సర్వేయర్ బ్రహ్మయ్య తన కార్యాలయంలో ఫిర్యాదుదారుడి నుంచి లంచం స్వీకరిస్తుండగా అధికారులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుంచి రూ.10,000 లంచం నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.బ్రహ్మయ్యపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి,తదుపరి విచారణ నిమిత్తం హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రత్యేక ఏసీబీ కోర్టుకు తరలించనున్నట్లు వెల్లడించారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నాగర్ కర్నూల్ : మే 26 (ప్రజా జ్యోతి)**

గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి చిన్ననాటి బాల్య స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బిజినపల్లి మండలం మహదేవన్ పెట్ గ్రామానికి చెందిన అనంతా రెడ్డి గత కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న 1995-1996 ఎస్ఎస్సి గంగారం, మహాదేవన్ పెట్ బ్యాచ్ మిత్రులు అనంత రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతు సహాయంగా రూ.30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మీ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో మాధవి,గంగాభవాని,ఎండి.సాదిఖ్,ఎల్.ఐ.సీ శ్రీనివాసులు,నిరంజన్, శివకుమార్,దేవుల నాయక్,సూరిబాబు,రవీందర్, జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,మహమూద్,సర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా ఈరపోగు రాజ్‌కుమార్ నియామకం



**వనపర్తి మే 26 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను గుర్తించి బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందని నూతన జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఈరపోగు రాజ్‌కుమార్ అన్నారు. జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమితులైన రాజ్‌కుమార్‌కు సంబంధించిన నియామక పత్రాన్ని ఏఐసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేందర్ పాల్ గౌతమ్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నగరిగారి ప్రీతం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అణగారిన వర్గాల అభ్యున్నతి, హక్కుల సాధన కోసం కట్టుబడి పనిచేస్తానన్నారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన వనపర్తి డీసీసీ చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అనుమతి లేని ప్రైయివేటు పాఠశాల పై చర్యలు తీసుకోవాలి




**నాగర్ కర్నూల్ : మే 26 : (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో కొత్తగా ప్రారంభించిన ఏషియన్ డైమండ్ స్కూల్ కి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేనప్పటికీ ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్ ఫీజు ఫ్రీ అంటు ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థుల తల్లి-దండ్రులను అయోమయానికి గురి చేస్తున్నారని ఇట్టి పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలనిమంగళవారం డీ.ఈ.ఓ కు టస్మా ఆధ్వర్యంలోవినతిపత్రం అందించారు.అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలకి ట్రస్మా మద్దతు ఉండదుని పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడిచే పాఠశాలలకు ట్రస్మా మద్దతు ఉంటుందని ఐజూా కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రెసిడెంట్ వల్లభనేని శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ హోలా రాజు,స్టేట్ ఈసీ మెంబెర్ ఎండీ నయీమ్, తాలుకా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలు విక్రయించే దుకాణాదారుల వివరాలు సమర్పించాలి

**-డి.ఈ.ఓ రమేష్ కుమార్**



నాగర్ కర్నూల్ : మే 26 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్రయించే దుకాణయజమానులు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన వివరాలను మండలాల వారీగా అందజేయాలని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలు విక్రయించే దుకాణాల పేర్లు వివరాలను ఈ నెల 29 లోపు డి.ఈ.ఓ కార్యాలయానికి సమర్పించాలని గడువు అనంతరం సమర్పించిన దుకాణాదారుల పేర్లు పరిగణలోకి తీసుకోబడవనిడి.ఈ.ఓ స్పష్టంచేశారు.

## దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పన



**ప్రజా జ్యోతి -- గండీడ్**

గండీడ్ మండల కేంద్రంలో మంగళవారం నాడు ఏపి ఎం రజిత ఆధ్వర్యంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న స్వయం ఉపాధి కార్యక్రమంపై దివ్యాంగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి అవకాశాలు, వ్యాపార స్థాపనకు అవసరమైన సహాయం, శిక్షణలు మరియు ఆర్థిక మద్దతు గురించి వివరించారు.

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ (ణ=ఖీ) ద్వారా గ్రామీణ ప్రాంతాల యువత మరియు దివ్యాంగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా వికలాంగులలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కిరాణా దుకాణాలు, ఎలక్ట్రికల్ షాపులు, ఫ్యాన్ రిపేర్ సెంటర్లు వంటి చిన్న వ్యాపారాల ఏర్పాటుకు అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ మరియు రుణ సదుపాయాలపై వివరాలు అందించారు. అర్హులైన వారికి రూ.25 వేల వరకు వ్యాపార ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఆరు నెలలపాటు వ్యాపార నిర్వహణపై మార్గనిర్దేశం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి 20 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన దివ్యాంగులు హాజరై ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో స్వయం ఉపాధి ద్వారా ఎదిగిన పలువురు లబ్ధిదారుల విజయ కథలను కూడా వివరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, దివ్యాంగులు మరియు రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సేంద్రియ సాగుకు జీలుగా పంటలు ఎంతో మేలు

**గండీడ్ ప్రజా జ్యోతి మే 26:**

ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న జీలుగా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకుని భూసారాన్ని పెంపొందించుకోవాలని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం గండీడ్ మండల కేంద్రంలోని రైతు ఆగ్రో సేవా కేంద్రంలో పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంతు రెడ్డితో కలిసి జీలుగా విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా అనంత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ విధానాలను రైతులు ఎక్కువగా అవలంబించాలని సూచించారు. జీలుగా పంటను వరి, నూనె గింజల పంటలు, ఉద్యాన పంటల సాగుకు ముందు సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నడం ద్వారా భూసారం పెరగడంతో పాటు రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు. దీని వల్ల నాణ్యమైన దిగుబడులు రావడంతో పాటు సాగు ఖర్చులు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేంద్రియ పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటుభవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వ్యవసాయం అందుతుందని



అన్నారు. రైతులు ప్రకృతి సహజ వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి, పుల్లారెడ్డి, అంచన్‌పల్లి సర్పంచ్ చెన్నారెడ్డి, సుదర్శన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆశిరెడ్డి, రమేష్, పులిందర్ రెడ్డి, వెంకన్న గౌడ్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓలు వరలక్ష్మి, సమత, శివలీల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, ధాన్యాన్ని గోదాములకు తక్షణమే తరలించాలి

### ఎమ్మార్వో కార్యాలయం ముందు సిపిఎం పార్టీ నేతలు,రైతులు ఆందోళన.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల కేంద్రంలోని వరి కొనుగోలు, ధాన్యాన్ని గోదాములకు తరలించడంలో అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా కార్యాలయం ముందు సిపిఎం పార్టీ నేతలు, రైతులు ఆందోళన చేపట్టడం జరిగింది.ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతు పంటను చేతికి తెచ్చుకుంటే ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తూ రైతు యొక్క ధాన్యాన్ని కొనుగోలు చేయకుండ మరియు గోదాములకు తరలించకుండా పూర్తిగా రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.అనేకసార్లు పై అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా ఉందన్నారు.తక్షణమే రైతాంగం పట్ల అధికారులు తమ మొండి వైఖరి వీడి కొనుగోలు,ధాన్యం గోదాంలోకి తరలింపును వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులను సమీకరించి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని



అన్నారు.తరుగు పేరుతో రైతులను మోసగిస్తున్న వారిపై చర్యలు తీసుకొని అక్రమాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసిల్దారు ఖాజా మైనుద్దీన్ గారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సి.హెచ్. వెంకటయ్య, నక్క ఈశ్వర్, ఎం.ఆది, వెంకటేశ్వర్ గౌడ్, రామకృష్ణ,నవీన్ రైతులు రాముడు,వేమన,నారాయణరెడ్డి ,కృష్ణయ్య,గోవిందు రాముడు తదితరులు పాల్గొన్నారు.

### బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వం సూచించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

నారాయణపేట ప్రతినిధి మే 26 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లాలో బక్రీద్ పండుగ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు సూచించిన ప్రత్యేక వధశాలలు (స్లాటరింగ్ హౌస్) వద్దనే వెటర్నరీ వైద్యుల అనుమతి పొందిన పశువులను మాత్రమే వధించాలని నారాయణ పేట మున్సిపల్ కమిషనర్ ఎన్.శంకర్ ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలో ప్రత్యేక అనుమతులతో నారాయణపేటలో బువమ్మ గుట్ట వద్ద గల వధ శాలలో ఉందని ఆయన తెలిపారు. అనుమతి లేని ప్రదేశాల్లో పశువులను వధించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.అలాగే పశువుల వధ అనంతరం వచ్చే వ్యర్థాలను ప్రత్యేకంగా గుంతలు తీసి వాటిలో పూడ్చివేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పడేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



# పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలి

**వీపనగండ్ల మండల కేంద్రంలో ఆటోకు తాళ్లు కట్టి లాగుతూ వినూత్నంగా నిరసన తెలిపిన సిపిఎం నేతలు.**




**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఆటోకు తాళ్ళు కట్టి లాగుతూ నిరసన తెలపడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ధరల పెరుగుదలను కట్టడి చేస్తామని చెప్పి దేశ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపే విధంగా పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం సిగ్గుచేటు అన్నారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినప్పుడు దేశంలో ఇంధన ధరలు తగ్గించకుండా ప్రజలపై భారాన్ని మోపడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎన్నికల అనంతరం మే 15వ తేదీ నుంచి నేటి వరకు నాలుగు సార్లు పెట్రోల్,డీజిల్ ధరలు పెంచడం వల్ల నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటూతున్నాయని ఇది పేద,మధ్య తరగతి ప్రజల జీవనానికి దుర్భరం చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థల లాభాల కోసం కాకుండా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సి.హెచ్. వెంకటయ్య,నక్కఈశ్వర్,ఎం.ఆది, వెంకటేశ్వర గౌడ్ వెంకన్న,రామకృష్ణ, నవీన్ రఘు తదితరులు పాల్గొన్నారు.

### పానీపూరి తిని అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 26:**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజా మున్సిపాలిటీలోని మంగళవారం రాత్రి 6:30 నీ"ల సమయంలో పాత బస్టాండ్ సమీపంలోని సింగిల్ విండో కార్యాలయం ఆవరణ వద్ద ఉన్న పానీపూరి బండి వద్ద పానిపురి తిన్న అనంతరం తీవ్ర అస్వస్థతకు గురైన పది మంది విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్ షేక్షావలి ఆచారి, మద్దిలేటి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న నాయకులు,వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఆహార పదార్థాల విక్రయంలో పరిశుభ్రత పాటించకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.మున్సిపల్ అధికారులు,ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటనే స్పందించి పానీపూరి బండ్ల పరిశుభ్రతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని,ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు.ప్రస్తుతం బాధిత విద్యార్థులకు చికిత్స కొనసాగుతోందని సమాచారం.



# విద్యుత్ సమస్యలకు మోక్షం



కల్వకుర్తి, మే 26 (ప్రజా జ్యోతి ): ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న జిల్లెల్ల గ్రామస్తుల విద్యుత్ సమస్యలకు మంగళవారం మోక్షం లభించింది. జిల్లెల్ల గ్రామంలో చిన్నపాటి గాలి, వర్షం వచ్చిన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడేది.జిల్లెల్ల, సమీప గ్రామాలకు ఒకే ఫీడర్ తో విద్యుత్ సరఫరా అయ్యేది.దాంతో ఆ పీడర్ తో విద్యుత్ సరఫరా ఉన్న గ్రామాలలో లోవోల్టేజ్ సమస్యతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామంలో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు అందరూ మాజీ సర్పంచ్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఒ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లెల్ల గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించి, 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. దాంతో గ్రామంలో విద్యుత్ సమస్య మాజీ సర్పంచ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఒవిజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు సహకారంతో గ్రామంలో 24 గంటల కరెంట్ సరఫరా కు మోక్షం లభించిందని గ్రామస్తులు జిల్లెల్ల రాములకు కృతజ్ఞతలు తెలిపారు. నూతంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ పార్మర్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఒవిజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు హాజరై గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరిరవిగౌడ్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎముక రవి,పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్, వార్డు సభ్యులు తాడెం మౌనిక, మల్లయ్య,గుమ్మకొండ నాగమణి మహేందర్, డొక్కు చెన్నమ్మ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముచ్చర్ల శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ వీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, కుర్వసంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య, నాయకులు వీరెడ్డి కృష్ణా రెడ్డి,మొక్తాల బాల్ జంగయ్య, చిక్కొండ మల్లయ్య, కొమ్మగోని సత్యనారాయణ గౌడ్, కొమ్మగోని జంగయ్య గౌడ్, చిక్కొండ వెంకటయ్య లతో పాటు పలువురు నాయకులు మహిళలుతదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర కుటుంబాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





## ఐసిడిఎస్. సిడిపిఓ

**వీపనగండ్ల ప్రజా జ్యోతి**

రిపోర్టర్.పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన కుటుంబాలను తయారు చేయగలుగుతామని ఐసిడిఎస్ సిడిపిఓ షేక్ సన్ హేర అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో ప్రజా పాలన .ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన మహిళా వారోత్సవాల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు.ప్రతినిత్యం తీసుకునే ఆహారంలో రోగ నిరోధక శక్తిని పెంచే ఆకుకూరలు పండ్లు పప్పులు చిరుధాన్యాలు తీసుకోవడంతో పాటు శరీరానికి హాని చేసే చక్కెర అధిక నూనె ఉప్పు జంక్ ఫుడ్ ను తగ్గించుకోవాలని ఆమె కోరారు.బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందివాలన్నారు.పసి పిల్లలను చెడు అలవాట్లకు దూరం చేసినప్పుడే ఆరోగ్యకరమైన కుటుంబాలు తయారవుతాయని ఆమె అన్నారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ మహిళా సమైక్య. వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏ పి ఎం మద్దిలేటి సూపర్వైజర్ సోనీ
మండల వైద్యాధికారి రాజశేఖర్ అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి ఆయాలు వైద్య సిబ్బంది మండల మహిళా సమైక్య ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కాలనీ , చిట్టెం నర్సిరెడ్డి కాలనీవాసులకు, ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేయాలి

## సాదిక్ మైనారిటీ కాలనీ అధ్యక్షులు ,కాలనీవాసుల డిమాండ్

**నారాయణపేట ప్రతినిధి మే 26 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట పట్టణ కేంద్రంలోని మైనార్టీ కాలనీవాసులకు మరియు చిట్టెం నర్సిరెడ్డి కాలనీవాసులకు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం వర్తింపజేయాలని నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు .మైనార్టీ కాలనీ అధ్యక్షులు సాదిక్ , సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, పార్టీ టౌన్ సహాయ కార్యదర్శి ,అంజి, టౌన్ నాయకులు సలీం పాల్గొని జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో మైనార్టీ కాలనీవాసులకు 100 ఇండ్లు అలాగే చిట్టెం నర్సిరెడ్డి కాలనీ కు 500 ఇండ్లు మంజూరు చేసింది. వాళ్లు పూర్తిగా నిరుపేదలే. పూర్తిగా నిరుపేదలే , అప్పుడు వారి ఇండ్లను నిర్మించడానికి కాంట్రాక్టర్ కు అప్పచెప్పారు. సదరు కాంట్రాక్టర్ నిర్మాణం పూర్తి చేయకుండానే వెళ్ళిపోయాడు. వారి పేరుట బిల్లులు డ్రా అయినాయి. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లకు రేషన్ కార్డు కచ్చితంగా కావాలి అనే నిబంధన మేరకు నర్సిరెడ్డి,మైనారిటీ కాలనీవాసులకు ప్రస్తుతం ఇంద్రమ్మ ఇండ్లు మంజూరి కావడం లేదు. గతంలో రేషన్ కార్డు మీద ఇల్లు మంజూరు అయ్యి బిల్లు డ్రా అయింది. కానీ ఇల్లు నిర్మాణం పూర్తి చేయలేదు. ఇండ్లు పూర్తిగా అసంపూర్తిగానే విడిచిపెట్టి వెళ్లిపోయారు కాంట్రాక్టర్. కావున ప్రస్తుతం వాళ్లందరూ నిరుపేదలు ఈనాటికి వారీ ఇందిరమ్మ ఇల్లు కల నెరవేరలేదు. మైనారిటీ కాలనీ, చిట్టెం నర్సిరెడ్డి కాలనీ వాసులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింపచేసి ప్రభుత్వమే పూర్తిగా నిర్మించి ఇవ్వాలని వారు కోరారు,కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ పూర్తిగా నిర్మించి ఇవ్వాలని వరు కోరారు, స్పందించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ వెంటనే హౌసింగ్ పి.డి కలవాలని లెటర్ కూడా వారికి ఫార్వర్డ్ చేశారు. ప్రభుత్వం ఇట్లాంటి విషయాలలో సానుకూలంగా ఉందని, పర్మిషన్ ఇచ్చే అవకాశం ఉందని డిప్యూటీ కలెక్టర్ తెలిపారు.



## పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండ

### -ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి



**నా గర్ కర్నూల్ : మే 26 (ప్రజాజ్యోతి)**

పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిది అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు.బిజినేపల్లి మండలం గుండ్లనర్వ గ్రామానికి చెందిన వట్టెం వర్ధన్ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 2,50,000 వేల ఎల్ఓసి పత్రాన్ని ఎమ్మెల్సీ కూచికుల దామోదర్ రెడ్డి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి సహాయనిది పేదల ఆరోగ్యానికి ఎంతో అండగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాము,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా “బక్రీద్” పండుగ జరుపుకోవాలి

### -డిఎస్పీ బుర్రి శ్రీనివాస్



నాగర్ కర్నూల్ : మే 26 (ప్రజా జ్యోతి) నాగర్ కర్నూల్ జిల్లాలో ముస్లిం సోదరులు మత సామారస్యంతో ప్రశాంత వాతావరణంలో ‘బక్రీద్” పర్వదినాన్ని జరుపుకోవాలని డి.ఎస్పీ బుర్రి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.మున్సిపల్ నిబంధన ప్రకారమే “ఖుర్బాని” నిర్వహించాలని షోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచామని,విద్వేష పూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలోని ఈద్గాలు,మసీదుల వద్ద గట్టి బందోబస్త్,ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపట్టామని అనుమానితుల సమాచారన్ని 100 కు డైల్ చేసి తెలపాలన్నారు.

## ఘనంగా “అంతర్జాతీయ 108 పైలెట్ డే ‘ వేడుకలు

### ప్రాణ రక్షకులు 108 పైలెట్లు- జిల్లా మేనేజర్ సునీల్ కుమార్

**నారాయణపేట ప్రతినిధి మే 26(ప్రజా జ్యోతి)**

ఈరోజు మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి 108 ఆఫీస్‌లో నేషనల్ పైలెట్ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా 108 ఉద్యోగులందరూ కలిసి కేక్ కట్ చేసి, ఒకరికి ఒకరు నేషనల్ పైలెట్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకల్లో ఆనందంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె రవికుమార్ గారు మరియు నారాయణపేట్ జిల్లా మేనేజర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను రక్షించేందుకు పైలెట్లు అంకితభావంతో, అప్రమత్తతతో మరియు అత్యుత్తమ డ్రైవింగ్ నైపుణ్యాలతో విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు. వారి సేవలను అభినందిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి, అన్ని పైలెట్లకు నేషనల్ పైలెట్ డే సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పైలట్ మరియు ఈఎంటిలు తదితరులు పాల్గొన్నారు



# క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే ప్రమాదాలు తగ్గుతాయి

**– లాపరోస్కోపిక్ అంకాలజీ సర్జరీతో మెరుగైన ఫలితాలు**

వనపర్తి, మే 26 (ప్రజాజ్యోతి): అపెండిక్యులర్ మాస్, కోలన్ క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించి శస్త్రచికిత్స చేస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని మలక్‌పేట యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కన్సల్టెంట్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జి. దయాకర్ రావు తెలిపారు. మంగళవారం వనపర్తిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాకు చెందిన 51 ఏళ్ల మహిళకు తీవ్రమైన కడుపునొప్పి, జ్వరం, కడుపులో గడ్డ సమస్యలతో పరీక్షలు నిర్వహించగా అపెండిక్యులర్ మాస్‌తో పాటు కోలన్ క్యాన్సర్ ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. డాక్టర్ టి. సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో లాపరోస్కోపిక్ పరీక్షలు, అనంతరం రైట్ హెమి కోలెక్టమీ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో డిశ్చార్జ్ చేసినట్లు చెప్పారు. కడుపునొప్పి, జ్వరం, కడుపులో గడ్డ వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అత్యాధునిక లాపరోస్కోపిక్, అంకాలజీ సేవలతో క్లిష్టమైన క్యాన్సర్ వ్యాధులకు సమర్థవంతమైన చికిత్స అందిస్తున్నామని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి




పవన్, యూనిట్ హెడ్ కే. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో క్లిష్టమైన క్యాన్సర్, జీర్ణాశయ వ్యాధులకు సమర్థవంతమైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డీజీఎం లక్ష్మణ శ్రీకాంత్, ఏ. వాసు కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# పేట హక్కులకై 'రక్షణ సేన' పోరుకేక!

**- వెనక్కి పోయిన విద్యాసంస్థలను తెచ్చేవరకు వదిలేది లేదు!**
**-జిల్లా కేంద్రంలో 'టిఆర్ఎస్' మహా ధర్నా సక్సెస్.. కలెక్టరేట్ షేక్!**
**- జిల్లా నుంచి వెనక్కి వెళ్లిన ప్రభుత్వ విద్యాసంస్థలను వెనక్కి తీసుకురావాలి**
**- తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్**
**- జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ ధర్నా విజయవంతం**
**- కలెక్టరేట్లో పలు డిమాండ్లతో వినతిపత్రం అందజేత**






**నారాయణపేట ప్రతినిధి మే 26 (ప్రజా జ్యోతి)**

జిల్లా హక్కుల సాధనకై తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) శంఖారావం పూరించింది. జిల్లా నుంచి వెనక్కి తరలించిన ప్రభుత్వ విద్యాసంస్థలను వెంటనే తిరిగి తీసుకురావాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రం మంగళవారం ఉప్పెనలా మారింది. తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ నాయకత్వంలో మున్సిపల్ పార్కు వద్ద నిర్వహించిన భారీ ధర్నా నిర్వహించగా అత్యంత విజయవంతమైంది. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన జనసందోహంతో నారాయణపేట వీధులు హోరెత్తాయి. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పార్కు సమీపంలో తెలంగాణ రక్షణ సేన జెండాను ఆవిష్కరించారు. "కల్వకుంట్ల కవిత నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం జరిగిన ధర్నాలో గవినోళ్ల శ్రీనివాస్ ప్రభుత్వ ఉదాసీనతపై ఘాటుగా విరుచుకుపడ్డారు. జిల్లా నుండి వెనక్కి పోయిన ప్రభుత్వ విద్యాసంస్థలను తక్షణమే నారాయణపేటకు రప్పించి తరగతులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే అందుబాటులోకి తేవాలని, నూతన ఎస్పీ కార్యాలయ నిర్మాణాన్ని యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని అధికారులను కోరారు. అర్హులైన రైతులందరికీ 'రైతు భరోసా' నిధులను తక్షణమే జమ చేయాలని, జిల్లాలో నత్తనడకన సాగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. వికారాబాద్‌లో ఉన్న పంచాయతీరాజ్ ఎస్సి నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని, అలాగే పాలమూరులో ఉన్న దేవాదాయ శాఖ కార్యాలయాన్ని తక్షణమే నారాయణపేట జిల్లా కేంద్రానికి తరలించాలని గట్టిగా డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లాకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ ఊరుకోమని, ప్రభుత్వ విద్యాసంస్థలను, కార్యాలయాలను వెనక్కి తీసుకువచ్చే వరకు మా పోరాటం ఆగదని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ధర్నా అనంతరం నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. జిల్లా కలెక్టరేట్ పరిపాలనా అధికారి ( ఏవో) కి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యలపై తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో తదుపరి కార్యాచరణ తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.

ఈ మహా ధర్నాలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు శ్రీనివాస్ రావు, కృష్ణ కిషోర్, కొడంగల్ పార్టీ ఇంచార్జి నీలి జనార్ధన్, నారాయణపేట పట్టణ అధ్యక్షులు చంద్రు ముదిరాజ్, దామరగిద్ద పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్, కొత్తపల్లి అధ్యక్షులు , ఆశన్‌పల్లి నారాయణరెడ్డి, రమేష్, కాందేన్‌పల్లి ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, సాకలోనిపల్లి వెంకటేష్, నరేష్, భీమాషప్ప, నర్సింహ, చాకలి బసప్ప, లోకుర్తి మాణిక్యప్ప, వెంకటప్ప, కంసాన్‌పల్లి గోవిందు, మొగలమాడక నర్సిములు, పల్లెబండ గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లేశ్వరం 1వ అంగన్వాడి కేంద్రంలో మహిళ సాదిక వారోత్సవం వేడుకలు

**కొల్లాపూర్ మే 26**

పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామం 1వ అంగన్వాడీ కేంద్రంలో మహిళ సాదిక వారోత్సవం వేడుకలను ఘనంగాఅంగన్వాడీ టీచర్ రామచంద్రమ్మ. నిర్వహించారు మంగళవారం మల్లేశ్వర గ్రామంలో ని1వ అంగన్వాడీ కేంద్ర పరిధిలో చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు మహిళ సంక్షేమం రక్షణ జీవన ఉపాధి కొరకు రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక చెరువు తీసుకొని కేంద్రంలను అభివృద్ధిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది, ప్రజా స్వామ్య వ్యవస్థ పట్ల సామాజిక బాధ్యతలపై అంగన్వాడి కేంద్రాలలో కిశోర బాలికలకు అవగాహన కల్పి స్తున్న అంగన్వాడి టీచర్ రామచంద్రమ్మ.ఈకార్యక్రమంలో. గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు చిన్నారులు ఆశ కార్యకర్త ఆయా పాల్గొన్నారు.



# ఉర్కొండ ఎస్సైగా రమాదేవి



**కల్వకుర్తి, మే 26( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఉమెన్స్ వీక్ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా సైబర్ క్రైమ్ ఇన్చార్జిగా ఉన్న ఉమెన్ ఎస్సై రమాదేవిని మంగళవారం ఉరుకొండ పోలీస్ స్టేషన్ ఎస్సై గా పోస్టింగ్ ఇస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి

**-ప్రధానోపాధ్యాయుడు మురళీ మోహన్**



**నాగర్ కర్నూల్ : మే 26 (ప్రజా జ్యోతి)**

బడిబాట కార్యక్రమంలో భాగంగా బిజినపల్లి మండలంలోని నంది వడ్డెమాన్ లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.మంగళవారం గ్రామ సంత ఉన్నందున రచ్చ కట్ట వేదికగా ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులు సౌకర్యాలను గ్రామస్తులకు వివరించి గ్రామంలో ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మెరుగైన విద్యను పొందాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని తద్వారా మెరుగైన విద్య విద్యార్థులకు బోధిస్తారని,అర్హులైన ప్రతి విద్యార్థి అడ్మిషన్ పొంది విద్యను అభ్యసించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మురళీమోహన్ కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు ఉపాధ్యాయులు హుస్సేన్, చంద్రమోహన్ రెడ్డి,కృష్ణ కుమార్,సతీష్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,శేఖర్,సిబ్బంది పాల్గొన్నారు.

# తైక్వాండో బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ అందుకున్న విద్యార్థులు

**-అభినదించిన అడిషనల్ ఎస్పీ వెంకరేశ్వర్లు**

**నాగర్ కర్నూల్ : మే 26 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన విద్యార్థులుకె.హృతిక సాగర్,వై,మహేష్,వై.శివ లు కొరియా తైక్వాండో బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ ను సాధించారు.జిల్లా కేంద్రంలో హై స్కూల్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించిన తైక్వాండో బ్లాక్ బెల్ట్ టెస్ట్ సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థులకు తైక్వాండోబ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ సర్టిఫికెట్లను అందజేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తైక్వాండో బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ సాధించిడం ఎంతో గర్వకారణమని,ఇక ముందు కూడా ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో,జాతీయస్థాయిలో జిల్లా మరిన్ని విజయాలు సాధించాలని,శిక్షణ ఇచ్చిన మాస్టర్లు స్వాతి,రవి ని అభినందించారు.ఈ కార్యక్రమంలోనాగర్కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ డాక్టర్.తెప్ప శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ రవికుమార్,జిల్లా ట్రెజరర్ మాస్టర్ స్వాతి విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

